క్లుప్తంగా

నేరెళ్ల అర్చనకు పీహెచ్‌డీ



గుంటూరు ఎడ్యుకేషన్: దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ అర్చన నేరెళ్లకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ''ఫార్ములేషన్ అండ్ ఇవాల్యూషన్ ఆఫ్ ఓరల్ థిన్ ఫిల్మ్స్ ఆఫ్ సెలెక్టెడ్ ఎనాలిటిక్స్ బై క్యుబిడి'' అనే అంశంపై తన పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పోషకాహారంతోనే రక్తహీనత దూరం

ఫిరంగిపురం: పోషకాహారం తీసుకోవడం ద్వారానే గర్భిణులు, బాలింతలకు రక్తహీనత దూరం చేయవచ్చని వైద్యాధికారి పి.ఎస్తేరు రాణి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం -3 పరిధిలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. 321 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలు రక్తహీనత తొలగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాలు గురించి వైద్యురాలు పి.ఎస్తేరురాణి అవగాహన కల్పించారు. ప్రతిరోజు పోషకవిలువలతో కూడిన ఆకుకూరలు, క్యారెట్, బీట్రూట్, పాలు, కోడిగుడ్లు వంటి పదార్థాలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీ గోవర్ధన, ఏఎన్‌ఎం భారతీజ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాధుల నిర్మూలనపై దృష్టి సారించాలి

భట్టిప్రోలు: వ్యాధుల నుంచి కోళ్లను సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి బి.లక్ష్మి రంజిత తెలిపారు. వయస్సు, జాతి, లింగ భేదాలతో కోళ్లను వేర్వేరు గదుల్లో ఉంచాలన్నారు. వాటికి చల్లని, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. షెడ్‌లో గాలి, వెలుతురు బాగా ప్రసరించేలా చూడాలన్నారు. అన్నింటికీ ఒకేసారి టీకాలు వేయించాలని ఆ తర్వాత విటమిన్ల టానిక్‌లు వాడాలని తెలిపారు. నట్టల నివారణ, బాహ్య పరాన్న జీవుల నిర్మూలనకు మందులు వాడుతుండాలని పేర్కొన్నారు. యాంటీ బయోటిక్స్‌ను ఎక్కువ రోజులు వాడితే కోళ్లల్లో పెరుగుదల లోపిస్తుందని, పశువైద్యుని సలహా మేరకు వాడాలని సూచించారు.

మంగళగిరిలో నారా లోకేష్ విజయం

తాడేపల్లిరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి నారా లోకేష్, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై విజయం సాధించారు. మొత్తం 22 రౌండ్ల ఓట్ల లెక్కింపునకు సంబంధించి నారా లోకేష్‌కు ఈవీఎంల ద్వారా 1,65,512 ఓట్లు, పోస్టల్ ఓట్లు 2,198 మొత్తం 1,67,710 ఓట్లు లభించాయి. కాగా ఆయనకు 66.7 శాతం ఓట్లు లభించినట్లయింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యకు ఈవీఎంల ద్వారా 75,352 ఓట్లు, పోస్టల్ ఓట్లు 945 మొత్తం 76,297 ఓట్లు లభించాయి. దీంతో 36.36 శాతం లభించినట్లైంది. దీంతో నారా లోకేష్ 91,147 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 40 అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానమైన రెండు పార్టీలు పోను మిగిలిన మిగిలిన 38 మందికి కలిపి 8,056 ఓట్లు రాగా, నోటాకు 877 ఓట్లు లభించాయి. మొత్తం 38 మందికి ఈవీఎంల ద్వారా 9,878, పోస్టల్ ఓట్లు 72 కలిపి మొత్తం 2,50,742 ఓట్లు పోలయ్యాయి.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ షమీర్ బాషా బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్‌ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. సమన్వయం పాటించాలని, ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

తూర్పులో టీడీపీ విజయం

- 1,00,815 ఓట్లతో నసీర్ అహ్మద్ గెలుపు
- చివరి వరకు పోరాడి ఓడిన నూరి ఫాతిమా
- సంబరాలు చేసుకున్న టీడీపీ, జనసేన శ్రేణులు



టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్‌కు డిక్లరేషన్ కాపీని అందజేస్తున్న తూర్పు నియోజకవర్గ ఆర్వో కీర్తి చేకూరి

నెహ్రూనగర్: వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు అందించిన సంక్షేమ పరిపాలనను ప్రజలు విస్మరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ సమష్టిగా కలిసి వచ్చిన కూటమికి పట్టం కట్టారు. మంగళవారం ఏఎన్‌యూలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్ విజయం సాధించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని షేక్ నూరి ఫాతిమా చివరి వరకు పోరాటం చేసి ఓడారు. తూర్పు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా 15 మంది పోటీలో నిలువగా, వారిలో 19 రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ప్రకటించిన ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్ 1,00,815 ఓట్లు సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా 68,853 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన షేక్ మస్తాన్‌వలి 5,239 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1,215 ఓట్లు పోలైయ్యాయి.

పోలైన ఓట్లు వివరాలు

పార్టీ	ఈవీఎం	పోస్టల్ బ్యాలెట్	మొత్తం
టీడీపీ	99163	1652	100815
వైఎస్సార్‌సీపీ	67812	1041	68853
కాంగ్రెస్	5141	98	5239
నోటా	1197	18	1215
ఇండిపెండెంట్‌లు ఇతర పార్టీలు	3338	31	3369

సంబరాలు చేసుకున్న టీడీపీ

తూర్పు నియోజకవర్గంలో 2014, 2019లలో వరుసగా రెండుసార్లు వైఎస్సార్ సీపీ గెలిచింది. తాజా ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. కూటమి విజయం సాధించడంతో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని డొంకరోడ్డు, నెహ్రూనగర్, రాజీవ్‌గాంధీనగర్, కొత్తపేట, తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన జెండాలను పట్టుకుని కార్లు, బైక్‌లపై తిరుగుతూ హడావుడి చేశారు.

భక్తిప్రపత్తులతో సాయి సత్య వ్రతాలు



సాయి సత్య వ్రతాల్లో భక్తులు



ప్రత్యేక అలంకరణలో బాబా

నగరంపాలెం: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ షిర్డీ సాయినాథ మందిరంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఉదయం మంగళ ధ్వని, కాకడ హారతి, బాబా వారికి రుద్ర నమక చమకాలతో పంచామృతాభిషేకం, అలంకార పూజ, అష్టోర సహస్ర నామార్చనలను పేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సామూహిక సాయి సత్య వ్రతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సాయి చాలీసా, గురుచరిత్ర పారాయణం జరిపారు. కార్యక్రమాలల్ని ఆలయ అధ్యక్షుడు మామిడి సీతారామయ్య, గౌరవ అధ్యక్షుడు మామిడి రామారావు పర్యవేక్షించారు.

నిబంధనలు అతిక్రమించి విజయోత్సవాలు

కొల్లూరు : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ, జనసేన శ్రేణులు విజయోత్సవ ప్రదర్శనలు నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది. ఎన్నికల అనంతరం మంగళవారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో రెండ్రోజుల పాటు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు, బాణాసంచా కాల్చరాదన్న ఎన్నికల సంఘం ఆదేశాలకు విరుద్ధంగా కొల్లూరులో మంగళవారం మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ప్రదర్శనలు చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ద్విచక్ర వాహనాలకు ఆయా పార్టీల జెండాలను కట్టుకుని ప్రదర్శనగా వీధుల్లో సంచరిస్తూ బాణాసంచా కాలుస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేశారు. సాయంత్రం మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన శ్రేణులు భారీగా వీధుల్లోకి తరలివచ్చి ప్రదర్శన నిర్వహించడం విమర్శలకు దారి తీసింది. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుకుంటూ, వీధుల్లో డప్పుల విన్యాసాల నడుమ ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లతో హల్‌చల్ చేస్తూ ప్రదర్శనలు నిర్వహించినా ఎన్నికల నిబంధనలను అమలు చేయాల్సిన పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏఎన్‌యూలో ఓట్ల కౌంటింగ్ దృశ్యాలు



కౌంటింగ్‌కు సన్నద్ధమవుతున్న సిబ్బంది



ఏఎన్‌యూలో కేంద్రాలకు దారి తెలుపుతూ ఏర్పాటు చేసిన బ్యానర్లు



ఫలితాలను నోట్ చేసుకుంటున్న సిబ్బంది



పోస్టల్ బ్యాలెట్లను సర్దుతున్న సిబ్బంది



కౌంటింగ్‌కు ముందు స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలు



ఈవీఎంని లెక్కిస్తున్న సిబ్బంది



పోస్టల్ ఓట్ల లెక్కింపులో సిబ్బంది





నిర్మానుష్యంగా ఉన్న నేషనల్ హైవే



కౌంటింగ్ హాలులో లెక్కింపు సన్నాహాలలో సిబ్బంది




కౌంటింగ్ హాలులో సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్వో రాజ్యలక్ష్మి

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో భారీ ఏర్పాట్లు చేశారు. మూడంచెలుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం వద్దకు చేరుకునే అరకిలో మీటరు ముందు వరకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో ఈవీఎంల లెక్కింపునకు సిబ్బందిని నియమించారు. ధ్రువీకరణ పత్రాలు, కౌంటింగ్ ఏజెంట్లు, గుర్తింపు కార్డులు ఉన్నవారు, మీడియా ప్రతినిధుల్ని మాత్రమే లోపలకు అనుమతించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.


- సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు

చారిత్రక స్థలం పరిరక్షణ ఎక్కడ?

దృష్టిపెట్టని యంత్రాంగం



మల్లెపాడులోని దిబ్బ



దిబ్బ మీద ఉన్న వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న రావి చెట్టు

తెనాలి రూరల్: తెనాలికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. తెనాలి రామకృష్ణ కవి ఆ నేపథ్యానికి మరింత ఖ్యాతి తెచ్చారు. అయితే తెనాలిలోనే ఉన్న ఓ చారిత్రక స్థలం ప్రస్తుతం ఆదరణ లేక కునారిల్లుతోంది. తెనాలికి ముందే నాగరిక ప్రాంతంగా విరాజిల్లిన లోహ యుగపు జనావాసం వుల్లెపాడులోని చారిత్రక స్థలం పరిరక్షణకు ప్రభుత్వం ఇంకా ఉపక్రమించలేదు. రక్షిత స్థలంగా ప్రకటించిన పురావస్తు శాఖ, దీని పరిరక్షణ కోసం ఏర్పాట్లు చేసినా ఆక్రమణలు తప్పలేదు. కంచె తొలగించి రాకపోకలు సాగించటమే కాదు, స్థానికులు బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. నివాసాలు, గడ్డివాములు, పశువుల పాకలు సరేసరి! క్రీస్తు పూర్వం ఒకటో శతాబ్దం, క్రీస్తు శకం రెండో శతాబ్దం వుధ్య శాతవాహనుల కాలం నాటి జనావాసంగా వుల్లెపాడును పేర్కొంటారు. తవ్వకాల్లో బయటపడిన నలుపు, ఎరుపు కలిగిన ఎర్రని వుట్టి పాత్రలు, వుట్టి పూసలు, ప్రత్యేక కొలతలు కలిగిన ఇటుకల్లో ఈ ఆనవాళ్లు కనిపించాయి. 1882లో ఈ ప్రాంతంలో పర్యటించిన అప్పటి కృష్ణా జిల్లా కలెక్టర్ రాబర్ట్ సివెల్, ఇక్కడ తొలి చారిత్రక (శాతవాహనుల కాలపు) జనావాసపు అవశేషాలున్నట్టు గుర్తించారు. అప్పట్లో గుంటూరు ప్రాంతం కృష్ణాజిల్లా పరిధిలో ఉండేది. ఆ తర్వాత దాదాపు 90 ఏళ్లకు అంటే 1970 ప్రాంతంలో ఆ ప్రదేశాన్ని పురావస్తు చట్టం (1960) ప్రకారం చారిత్రక స్థలంగా ప్రభుత్వం ప్రకటించింది. 1987–89లో రెండుసార్లు 2.5 ఎకరాల విస్తీర్ణంలో పురావస్తు శాఖ చేసిన తవ్వకాల్లో ఇక్కడ తొమ్మిది మానవ నివాస పొరలను కనుగొన్నారు. ఆ ప్రాంతం క్రీస్తు పూర్వం అయిదో శతాబ్ది నుంచి క్రీ.శ మూడో శతాబ్ది వరకు ఎనిమిది శతాబ్దాల పాటు వర్ధిల్లిన నాగరిక కేంద్రంగా గుర్తించారు. పూర్వం ఈ గ్రామం 'ప్రతీ పాలపురం', 'పిథుండ నగరం' అయివుండొచ్చనే అభిప్రాయముంది. ఈ గ్రామానికి ధాన్య కటకం జనపదం. భట్టిప్రోలు నగరంతోనూ సంబంధాలుండేవి. ఇక్కడ లభించిన ఇటుకల పరిమాణం, భిక్షాపాత్రలు, రోమను మట్టి పాత్రల నమూనాలతో ఈ అభిప్రాయానికొచ్చారు. ఇక్కడి కట్టడాల్లో ఇటుక, మట్టి మినహా పాలరాతి ప్రస్తావనే లేనందున అమరావతి, చేబ్రోలుకన్నా పురాతనమైందనే వాదన ఉంది. 1987లో తవ్వకాల అనంతరం. చుట్టూ ఇనుప కంచె వేసి బోర్డు, గేటు నిర్మించారు. కాపలాదారును ఉంచారు. ఆ తర్వాత ఇటుకేసి చూడలేదు. సహజంగానే ఆక్రవుణలు మొదలయ్యాయి. కొన్ని ఇళ్లు, గడ్డివావులు చొచ్చుకువచ్చాయి. నాలుగైదు సెంట్ల స్థలంలో భారీగా వుట్టిని తవ్వేసుకున్నారు. చారిత్రక స్థలం ఆనవాళ్లు కరిగిపోతున్నాయి.

నిధులు కేటాయించినా కానరాని అభివృద్ధి..

ప్రస్తుతం ఫెన్సింగ్, గేటు కనిపించటం లేదు. పురావస్తు శాఖ బోర్డు మాత్రమే కనిపిస్తోంది. ఇందులోంచి స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. బహిర్భూమిగా వినియోగిస్తున్నందున అటువైపు నడవటానికిక్కూడా ఇబ్బందిగా ఉంది. పాముల సంచారం అధికమేనంటున్నారు. ఈ ప్రదేశం పరిరక్షణకు 13వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని అప్పట్లో అధికారులు చెప్పినా, పనులు జరిగిన జాడ లేదు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక 14వ ఆర్థిక సంఘ నిధులు రూ. 35 లక్షలు కేటాయించినట్టు అప్పటి తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ఆ నిధులు తాత్కాలిక రక్షణ చర్యలకు మినహా మరెందుకూ సరిపోవు. కొద్దినెలల తర్వాత అవి కూడా నిరుపయోగమవుతాయి. అయినా కనీసం ఒక్క ఇటుక వేసిన సందర్భమే లేదు. మరిప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా రక్షణ చర్యలు చేపడతారా అన్న ప్రశ్న గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. పాటి దిబ్బగా పిలుచుకునే ఈ చారిత్రక ప్రదేశంలో మళ్లీ పూర్తిస్థాయిలో తవ్వకాలు జరిపించి, సందర్శనీయ స్థలంగా తీర్చిదిద్దినపుడే ప్రయోజనకరం కాగలదని వారు అభిప్రాయ పడుతున్నారు.

రేపల్లెలో రహదారులు నిర్మానుష్యం

- 144 సెక్షన్ అమలుతో ఇళ్లకే పరిమితమైన జనం
- ముందస్తు ప్రచారంతో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసిన వ్యాపారులు



నిర్మానుష్యంగా మారిన ప్రకాశం స్కూల్ రోడ్డు

రేపల్లె రూరల్: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్‌ను అధికారులు మంగళవారం అమలు చేశారు. రేపల్లె పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తూ ప్రచారం నిర్వహించటంతో పాటు దుకాణాదారులు, ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించారు. వ్యాపార యజమానులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేయటం, ప్రజలు ఇండ్లకే పరిమితం కావటంతో రహదారులన్నీ బోసిపోయాయి.

వేమూరులో టీడీపీ అభ్యర్థి విజయం

వేమూరు: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల లెక్కింపులో వేమూరు నియోజవర్గ టీడీపీ అభ్యర్థి నక్కా ఆనంద్‌బాబు ముందంజలో నిలిచారు. 17 రౌండ్లు పూర్తయిన అనంతరం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబుపై నక్కా ఆనంద్‌బాబు 21,516 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొదటి రౌండ్‌లో వైఎస్సార్ సీపీ 103 ఓట్లు మెజార్టీ సాధించింది. రెండవ రౌండ్‌లో తెలుగు దేశం పార్టీ 455 ఓట్ల మెజార్టీ సాధించింది. మూడు, ఐదు రౌండ్‌లు వైఎస్సార్ సీపీ మెజార్టీ సాధించింది. మిగిలిన రౌండ్లు అన్నీ తెలుగు దేశం మెజార్టీ సాధించింది. 2009, 2014 ఎన్నికలు కన్నా అధిక మెజార్టీ సాధించడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు సంబరాల్లో మునిగి పోయారు.

వ్యక్తి ఆత్మహత్య

వెల్లుర్తి: ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్ధయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా రాకపోవటంతో ఈ నెల 2వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు.

క్లుప్తంగా

నేరెళ్ల అర్చనకు పీహెచ్‌డీ



గుంటూరు ఎడ్యుకేషన్: దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ అర్చన నేరెళ్లకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ''ఫార్ములేషన్ అండ్ ఇవాల్యూషన్ ఆఫ్ ఓరల్ తిన్ ఫిలిమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ ఎనాలిటిక్స్ బై క్యుబిడి'' అనే అంశంపై తన పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పోషకాహారంతోనే రక్తహీనత దూరం

ఫిరంగిపురం: పోషకాహారం తీసుకోవడం ద్వారానే గర్భిణులు, బాలింతలకు రక్తహీనత దూరం చేయవచ్చని వైద్యాధికారి పి.ఎస్తేరు రాణి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం -3 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. 321 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలు రక్తహీనత తొలగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాలు గురించి వైద్యురాలు పి.ఎస్తేరురాణి అవగాహన కల్పించారు. ప్రతిరోజు పోషకవిలువలతో కూడిన ఆకుకూరలు, క్యారెట్, బీట్రూట్, పాలు, కోడిగుడ్లు వంటి పదార్థాలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీ గోవర్ధన, ఏఎన్‌ఎం భారతీజ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాధుల నిర్మూలనపై దృష్టి సారించాలి

భట్టిప్రోలు: వ్యాధుల నుంచి కోళ్లను సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి బి.లక్ష్మి రంజిత తెలిపారు. వయస్సు, జాతి, లింగ భేదాలతో కోళ్లను వేర్వేరు గదుల్లో ఉంచాలన్నారు. వాటికి చల్లని, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. షెడ్‌లో గాలి, వెలుతురు బాగా ప్రసరించేలా చూడాలన్నారు. అన్నింటికీ ఒకేసారి టీకాలు వేయించాలని ఆ తర్వాత విటమిన్ల టానిక్‌లు వాడాలని తెలిపారు. నట్టల నివారణ, బాహ్య పరాన్న జీవుల నిర్మూలనకు మందులు వాడుతుండాలని పేర్కొన్నారు. యాంటీ బయోటిక్స్‌ను ఎక్కువ రోజులు వాడితే కోళ్లల్లో పెరుగుదల లోపిస్తుందని, పశువైద్యుని సలహా మేరకు వాడాలని సూచించారు.

మంగళగిరిలో నారా లోకేష్ విజయం

తాడేపల్లిరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి నారా లోకేష్, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై విజయం సాధించారు. మొత్తం 22 రౌండ్ల ఓట్ల లెక్కింపునకు సంబంధించి నారా లోకేష్‌కు ఈవీఎంల ద్వారా 1,65,512 ఓట్లు, పోస్టల్ ఓట్లు 2,198 మొత్తం 1,67,710 ఓట్లు లభించాయి. కాగా ఆయనకు 66.7 శాతం ఓట్లు లభించినట్లయింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యకు ఈవీఎంల ద్వారా 75,352 ఓట్లు, పోస్టల్ ఓట్లు 945 మొత్తం 76,297 ఓట్లు లభించాయి. దీంతో 36.36 శాతం లభించినట్లైంది. దీంతో నారా లోకేష్ 91,147 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 40 అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానమైన రెండు పార్టీలు పోను మిగిలిన మిగిలిన 38 మందికి కలిపి 8,056 ఓట్లు రాగా, నోటాకు 877 ఓట్లు లభించాయి. మొత్తం 38 మందికి ఈవీఎంల ద్వారా 9,878, పోస్టల్ ఓట్లు 72 కలిపి మొత్తం 2,50,742 ఓట్లు పోలయ్యాయి.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ షమీర్ బాష బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్‌ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. సమన్వయం పాటించాలని, ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

తూర్పులో టీడీపీ విజయం

- 1,00,815 ఓట్లతో నసీర్ అహ్మద్ గెలుపు
- చివరి వరకు పోరాడి ఓడిన నూరి ఫాతిమా
- సంబరాలు చేసుకున్న టీడీపీ, జనసేన శ్రేణులు

నెహ్రూనగర్: వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు అందించిన సంక్షేమ పరిపాలనను ప్రజలు విస్మరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ సమష్టిగా కలిసి వచ్చిన కూటమికి పట్టం కట్టారు. మంగళవారం ఏఎన్‌యూలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్ విజయం సాధించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని షేక్ నూరి ఫాతిమా చివరి వరకు పోరాటం చేసి ఓడారు. తూర్పు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా 15 మంది

పోలైన ఓట్లు వివరాలు			
పార్టీ	ఈవీఎం	పోస్టల్ బ్యాలెట్	మొత్తం
టీడీపీ	99163	1652	100815
వైఎస్సార్‌సీపీ	67812	1041	68853
కాంగ్రెస్	5141	98	5239
నోటా	1197	18	1215
ఇండిపెండెంట్లు ఇతర పార్టీలు	3338	31	3369



టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్‌కు డిక్లరేషన్ కాపీని అందజేస్తున్న తూర్పు నియోజకవర్గ ఆర్వో కీర్తి చేకూరి

పోటీలో నిలువగా, వారిలో 19 రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ప్రకటించిన ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్ 1,00,815 ఓట్లు సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా 68,853 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన షేక్ మస్తాన్‌వలి 5,239 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1,215 ఓట్లు పోలైయ్యాయి.

సంబరాలు చేసుకున్న టీడీపీ

తూర్పు నియోజకవర్గంలో 2014, 2019లలో వరుసగా రెండుసార్లు వైఎస్సార్ సీపీ గెలిచింది. తాజా ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. కూటమి విజయం సాధించడంతో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని డొంకరోడ్డు, నెహ్రూనగర్, రాజీవ్‌గాంధీనగర్, కొత్తపేట, తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన జెండాలను పట్టుకుని కార్లు, బైక్‌లపై తిరుగుతూ హడావుడి చేశారు.

భక్తిప్రపత్తులతో సాయి సత్య వ్రతాలు



సాయి సత్య వ్రతాల్లో భక్తులు



ప్రత్యేక అలంకరణలో బాబా

నగరంపాలెం: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ షిర్డీ సాయినాథ మందిరంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఉదయం మంగళ ధ్వని, కాకడా హారతి, బాబా వారికి రుద్ర నమక చమకాలతో పంచామృతాభిషేకం, అలంకార పూజ, అష్టోర సహస్ర నామార్చనలను పేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సామూహిక సాయి సత్య వ్రతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సాయి చాలీసా, గురుచరిత్ర పారాయణం జరిపారు. కార్యక్రమాలల్ని ఆలయ అధ్యక్షుడు మామిడి సీతారామయ్య, గౌరవ అధ్యక్షుడు మామిడి రామారావు పర్యవేక్షించారు.

నిబంధనలు అతిక్రమించి విజయోత్సవాలు

కొల్లూరు : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ, జనసేన శ్రేణులు విజయోత్సవ ప్రదర్శనలు నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది. ఎన్నికల అనంతరం మంగళవారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో రెండ్రోజుల పాటు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు, బాణాసంచా కాల్చరాదన్న ఎన్నికల సంఘం ఆదేశాలకు విరుద్ధంగా కొల్లూరులో మంగళవారం మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ప్రదర్శనలు చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ద్విచక్ర వాహనాలకు ఆయా పార్టీల జెండాలను కట్టుకుని ప్రదర్శనగా వీధుల్లో సంచరిస్తూ బాణాసంచా కాలుస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేశారు. సాయంత్రం మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన శ్రేణులు భారీగా వీధుల్లోకి తరలివచ్చి ప్రదర్శన నిర్వహించడం విమర్శలకు దారితీసింది. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుకుంటూ, వీధుల్లో డప్పుల విన్యాసాల నడుమ ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లతో హల్‌చల్ చేస్తూ ప్రదర్శనలు నిర్వహించినా ఎన్నికల నిబంధనలను అమలు చేయాల్సిన పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏఎన్‌యూలో ఓట్ల కౌంటింగ్ దృశ్యాలు



కౌంటింగ్‌కు సన్నద్ధమవుతున్న సిబ్బంది



ఏఎన్‌యూలో కేంద్రాలకు దారి తెలుపుతూ ఏర్పాటు చేసిన బ్యానర్లు



ఫలితాలను నోట్ చేసుకుంటున్న సిబ్బంది



పోస్టల్ బ్యాలెట్లను సర్దుతున్న సిబ్బంది



కౌంటింగ్‌కు ముందు స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలు



ఈవీఎంల లెక్కిస్తున్న సిబ్బంది



పోస్టల్ ఓట్ల లెక్కింపులో సిబ్బంది





నిర్మానుష్యంగా ఉన్న నేషనల్ హైవే



కౌంటింగ్ హాలులో లెక్కింపు సన్నాహాలలో సిబ్బంది




కౌంటింగ్ హాలులో సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్వో రాజ్యలక్ష్మి

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో భారీ ఏర్పాట్లు చేశారు. మూడంచెలుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం వద్దకు చేరుకునే అరకిలో మీటరు ముందు వరకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో ఈవీఎంల లెక్కింపునకు సిబ్బందిని నియమించారు. ధ్రువీకరణ పత్రాలు, కౌంటింగ్ ఏజెంట్లు, గుర్తింపు కార్డులు ఉన్నవారు, మీడియా ప్రతినిధుల్ని మాత్రమే లోపలకు అనుమతించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.


– సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు

చారిత్రక స్థలం పరిరక్షణ ఎక్కడ?

దృష్టిపెట్టని యంత్రాంగం



మల్లెపాడులోని దిబ్బ



దిబ్బ మీద ఉన్న వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న రావి చెట్టు

తెనాలి రూరల్: తెనాలికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. తెనాలి రామకృష్ణ కవి ఆ నేపథ్యానికి మరింత ఖ్యాతి తెచ్చారు. అయితే తెనాలిలోనే ఉన్న ఓ చారిత్రక స్థలం ప్రస్తుతం ఆదరణ లేక కునారిల్లుతోంది. తెనాలికి ముందే నాగరిక ప్రాంతంగా విరాజిల్లిన లోహ యుగపు జనావాసం వుల్లెపాడులోని చారిత్రక స్థలం పరిరక్షణకు ప్రభుత్వం ఇంకా ఉపక్రమించలేదు. రక్షిత స్థలంగా ప్రకటించిన పురావస్తు శాఖ, దీని పరిరక్షణ కోసం ఏర్పాట్లు చేసినా ఆక్రమణలు తప్పలేదు. కంచె తొలగించి రాకపోకలు సాగించటమే కాదు, స్థానికులు బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. నివాసాలు, గడ్డివాములు, పశువుల పాకలు సరేసరి! క్రీస్తు పూర్వం ఒకటో శతాబ్దం, క్రీస్తు శకం రెండో శతాబ్దం వుధ్య శాతవాహనుల కాలం నాటి జనావాసంగా వుల్లెపాడును పేర్కొంటారు. తవ్వకాల్లో బయటపడిన నలుపు, ఎరుపు కలిగిన ఎర్రని వుట్టి పాత్రలు, వుట్టి పూసలు, ప్రత్యేక కొలతలు కలిగిన ఇటుకల్లో ఈ ఆనవాళ్లు కనిపించాయి. 1882లో ఈ ప్రాంతంలో పర్యటించిన అప్పటి కృష్ణా జిల్లా కలెక్టర్ రాబర్ట్ సివెల్, ఇక్కడ తొలి చారిత్రక (శాతవాహనుల కాలపు) జనావాసపు అవశేషాలున్నట్టు గుర్తించారు. అప్పట్లో గుంటూరు ప్రాంతం కృష్ణాజిల్లా పరిధిలో ఉండేది. ఆ తర్వాత దాదాపు 90 ఏళ్లకు అంటే 1970 ప్రాంతంలో ఆ ప్రదేశాన్ని పురావస్తు చట్టం (1960) ప్రకారం చారిత్రక స్థలంగా ప్రభుత్వం ప్రకటించింది. 1987–89లో రెండుసార్లు 2.5 ఎకరాల విస్తీర్ణంలో పురావస్తు శాఖ చేసిన తవ్వకాల్లో ఇక్కడ తొమ్మిది మానవ నివాస పొరలను కనుగొన్నారు. ఆ ప్రాంతం క్రీస్తు పూర్వం అయిదో శతాబ్ది నుంచి క్రీ.శ మూడో శతాబ్ది వరకు ఎనిమిది శతాబ్దాల పాటు వర్ధిల్లిన నాగరిక కేంద్రంగా గుర్తించారు. పూర్వం ఈ గ్రామం 'ప్రతీ పాలపురం', 'పిథుండ నగరం' అయివుండొచ్చనే అభిప్రాయముంది. ఈ గ్రామానికి ధాన్య కటకం జనపదం. భట్టిప్రోలు నగరంతోనూ సంబంధాలుండేవి. ఇక్కడ లభించిన ఇటుకల పరిమాణం, భిక్షాపాత్రలు, రోమను మట్టి పాత్రల నమూనాలతో ఈ అభిప్రాయానికొచ్చారు. ఇక్కడి కట్టడాల్లో ఇటుక, మట్టి మినహా పాలరాతి ప్రస్తావనే లేనందున అమరావతి, చేబ్రోలుకన్నా పురాతనమైందనే వాదన ఉంది. 1987లో తవ్వకాల అనంతరం. చుట్టూ ఇనుప కంచె వేసి బోర్డు, గేటు నిర్మించారు. కాపలాదారును ఉంచారు. ఆ తర్వాత ఇటుకేసి చూడలేదు. సహజంగానే ఆక్రమణలు మొదలయ్యాయి. కొన్ని ఇళ్లు, గడ్డివాములు చొచ్చుకువచ్చాయి. నాలుగైదు సెంట్ల స్థలంలో భారీగా వుట్టిని తవ్వేసుకున్నారు. చారిత్రక స్థలం ఆనవాళ్లు కరిగిపోతున్నాయి.

నిధులు కేటాయించినా కానరాని అభివృద్ధి..

ప్రస్తుతం ఫెన్సింగ్, గేటు కనిపించటం లేదు. పురావస్తు శాఖ బోర్డు మాత్రమే కనిపిస్తోంది. ఇందులోంచి స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. బహిర్భూమిగా వినియోగిస్తున్నందున అటువైపు నడవటానిక్కూడా ఇబ్బందిగా ఉంది. పాముల సంచారం అధికమేనంటున్నారు. ఈ ప్రదేశం పరిరక్షణకు 13వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని అప్పట్లో అధికారులు చెప్పినా, పనులు జరిగిన జాడ లేదు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక 14వ ఆర్థిక సంఘ నిధులు రూ. 35 లక్షలు కేటాయించినట్టు అప్పటి తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ఆ నిధులు తాత్కాలిక రక్షణ చర్యలకు మినహా మరెందుకూ సరిపోవు. కొద్దినెలల తర్వాత అవి కూడా నిరుపయోగమవుతాయి. అయినా కనీసం ఒక్క ఇటుక వేసిన సందర్భమే లేదు. మరిప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా రక్షణ చర్యలు చేపడతారా అన్న ప్రశ్న గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. పాటి దిబ్బగా పిలుచుకునే ఈ చారిత్రక ప్రదేశంలో మళ్లీ పూర్తిస్థాయిలో తవ్వకాలు జరిపించి, సందర్శనీయ స్థలంగా తీర్చిదిద్దినపుడే ప్రయోజనకరం కాగలదని వారు అభిప్రాయ పడుతున్నారు.

రేపల్లెలో రహదారులు నిర్మానుష్యం

- 144 సెక్షన్ అమలుతో ఇళ్లకే పరిమితమైన జనం
- ముందస్తు ప్రచారంతో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసిన వ్యాపారులు



నిర్మానుష్యంగా మారిన ప్రకాశం స్కూల్ రోడ్డు

రేపల్లె రూరల్: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్‌ను అధికారులు మంగళవారం అమలు చేశారు. రేపల్లె పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తూ ప్రచారం నిర్వహించటంతో పాటు దుకాణదారులు, ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించారు. వ్యాపార యజమానులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేయటం, ప్రజలు ఇండ్లకే పరిమితం కావటంతో రహదారులన్నీ బోసిపోయాయి.

వేమూరులో టీడీపీ అభ్యర్థి విజయం

వేమూరు: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల లెక్కింపులో వేమూరు నియోజవర్గ టీడీపీ అభ్యర్థి నక్కా ఆనంద్‌బాబు ముందంజలో నిలిచారు. 17 రౌండ్లు పూర్తయిన అనంతరం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబుపై నక్కా ఆనంద్‌బాబు 21,516 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొదటి రౌండ్‌లో వైఎస్సార్ సీపీ 103 ఓట్లు మెజార్టీ సాధించింది. రెండవ రౌండ్‌లో తెలుగు దేశం పార్టీ 455 ఓట్ల మెజార్టీ సాధించింది. మూడు, ఐదు రౌండ్‌లు వైఎస్సార్ సీపీ మెజార్టీ సాధించింది. మిగిలిన రౌండ్లు అన్నీ తెలుగు దేశం మెజార్టీ సాధించింది. 2009, 2014 ఎన్నికలు కన్నా అధిక మెజార్టీ సాధించడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు సంబరాల్లో మునిగి పోయారు.

వ్యక్తి ఆత్మహత్య

వెల్దుర్తి: ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్ధయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా రాకపోవటంతో ఈ నెల 2వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు.